
విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

## 'గృహలక్ష్మి' లబ్ధిదారులకు న్యాయం చేయాలి

**ఇందిరమ్మ ఇండ్లలో చేర్చి బిల్లు ఇవ్వాలి ▪ మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి**

ఆత్మకూరు, జనవరి 3: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్ధిదారులను అభయహస్తం పథకంలోని ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో చేర్చాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి తాము మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను చేర్చి బిల్లులు చెల్లించాలని కోరారు. పార్టీలకతీతంగా కలెక్టర్లు, అధికారులు ప్రత్యక్షంగా లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలు అందజేసినట్లు చెప్పారు. అప్పు చేసి కొత్తగా నిర్మించుకుంటున్న ఇండ్లను రద్దు చేయడం సరికాదన్నారు. లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే, వారి పక్షాన పోరాడుతామన్నారు. వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పాపని రవీందర్, పూజారి రాము పటేల్, రేవూరి ప్రవీణ్‌రెడ్డి, నత్తి సుధాకర్, పీ భిక్షపతి పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Thota Vikram S/o Late Manohar Resident of H.No. 23-3-19, New SHayampet, Hanamkonda by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot to an extent of 262.00 Sq.yds or 219.00 Sq.mts out of Sy.No. 1013 of Madikonda Revenue Village, Hanamkonda Mandal, Warangal District and within the limits of Greater Warangal Municipal Corporation and it is within the Jurisdiction of Registration District Warangal and Joint Sub-Registrar, Warangal-Urban. Boundaries: East: Open land of Others, West: H.No. 30-2-836 of Jetty Odelu, North: House of Others, South: 18'-00" Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

## వాహనదారులకు జరిమానా

సుబేదారి, జనవరి 3 : డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడిన వాహనదారులకు జరిమానా విధించినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి.సీతారెడ్డి తెలిపారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడిన 19మంది వాహనదారులకు బుధవారం రూ.21,900 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Aila Sumalatha W/o Bhaskar Resident of H.No. 4-104, Shanigaram Village, Kamalapur Mandal, Hanamkonda District by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

వరంగల్ అర్బన్ రిజిస్ట్రేషన్ జిల్లా ఉప జిల్లా భీమదేవరపల్లి, మండలం కమలాపూర్ గ్రామపంచాయతీ శనిగరం, గ్రామము శనిగరంలోని సర్వే నెం. 411/a/1 లోని ఇ.నెం. 2-67/1 లోని మొత్తం విస్తీర్ణం 968.00 చ.గ.లు, దీనికి సమము 809.25 చ.మీ.లు ఇందులో నిర్మించబడిన ఆర్.సి.సి. స్లాబ్ గ్రౌండ్‌ఫ్లోర్ విస్తీర్ణం 1482.14 చ.ఫీ.లు I/B రేకుల షెడ్డు విస్తీర్ణం 75 చ.ఫీ.లు & ఇందులో నిర్మించబడిన ఆర్.సి.సి. స్లాబ్ ఫస్ట్ ఫ్లోర్ విస్తీర్ణం 1482.14 చ.ఫీ.లు సదరు ఆస్తికి హద్దులు: తూర్పు: దానం ఇచ్చినవారి భూమి, పడమర: 12 ఫీట్ల రోడ్డు, ఉత్తరం: పింగిలి ప్రదీప్‌రెడ్డి గారి భూమి, దక్షిణం: గూడూరు ప్రసాద్ గారి భూమి.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Dharma Kavitha W/o Sathish Reddy Resident of H.No. 23-1-88/1, New Shayampet, Hanamkonda Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The Open plot Situated at Shayampet Jagir Village, Out of Sy.No. 584/A (as per pahani Sy.No. known as 584/A2) Within Greater Warangal Municipal Corporation Limits Warangal Dist. and within hte Registration Dist. Warangal and Sub-Dist.: Warangal Urban. The total area of the Open plot Measuring to 190.00 Sq.yds or 158.84 Sq.mts, there is no structure or house in the said sold plot. Near H.No. 23-6-238. Boundaries East: Plot of M. Suresh, West: Plot of Others, North: H.No. 23-6-238 of Narayana Murthy, South: 30'-0" Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

**CHANGE OF NAME**

I, **DUDIPALA RAMREDDY** (New Name) Previously called **DUDIPALA RAMU** (Old Name), R/o H.No. 4-74, Vill: Mailaram, Mdl: Shyampet, Hanumakonda Dist.-506319. T.S India and solemnly declare.

**CHANGE OF NAME**

I, **ALTAF AHMED MOHAMMED, F/o. ARHAM AHMED** (Given name), and **MOHAMMED** (Surname) holding Passport No. **V6804434** issued at **RIYADH, SAUDI ARABIA,** on 07/06/2022, hereby announce to change my minor son's name as **ARHAM ALTAF** (Given name), and **MOHAMMED** (Surname) R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Warangal, TS., India for all future purposes.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# సావిత్రీబాయి ఫూలే సేవలు మరువలేనివి

▪ కొనియాడిన వక్తలు ▪ ఘనంగా జయంతి వేడుకలు

ఖిలా వరంగల్/కరీమాబాద్/నెక్కొండ:నల్లబెల్లి/పర్వతగిరి/చెన్నారావుపేట, జనవరి 3 : భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆమె 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పడమర కోట పద్మశాలీ భవనంలో, కరీమాబాద్, నెక్కొండలోని అంబేద్కర్ భవన్‌లో, తిమ్మాపూర్, నల్లబెల్లి కేజీబీవీలో, పర్వతగిరి, చెన్నారావుపేట, శంభునిపేట, రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి దయాళ్, మైదం సంజీవ, కలకోట్ల కుమారస్వామి, తాళ్ల సావిత్రి, ఎండీ సలీం, పీ హరి ప్రసాద్, ఎం అశోక్, ఐ నగేశ్, మైదం సుచేంద్ర, రవన్న, రాజు, అరుణ, రమాబాయి అంబేద్కర్ ఉమెన్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షురాలు తరాల రాజమణి, మ్యాకల సూరయ్య, చంద్రం, ఇనుగాల జోగిరెడ్డి, మండల సారయ్య, ప్రిన్సిపాల్ శోభాదేవి, వీరాంజన్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, సీనియర్ నాయకులు కొంగర సూర్యారావు, కందిక చెన్నకేశవులు, ఎం మల్లయ్య, గారె శ్యాంప్రసాద్, వనిత, కేజీబీవీ ప్రత్యేకాధికారి సునీత, ఏబీఎస్ఎఫ్ నాయకుడు నరేశ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, మహిళా సంఘం నాయకురాలు పంజా కల్పన, ఆర్ఎస్పీ వరంగల్ జిల్లా కార్యదర్శి వీ కుమార్, అంబేద్కర్ సంఘం నాయకులు టీ నర్సయ్య, ఏ వెంకటేశ్వర్‌రావు, దళిత అవార్డు గ్రహీత జంగిలి బాబు, బొట్ల భాస్కర్, వీరభద్రయ్య, అర్షం యాకయ్య, మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, నాయకులు రామకృష్ణ, రాజు, పెండ్యాల కృష్ణ, యాదగిరి, కుమార్, చిరంజీవి, చేరాలు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ చౌరస్తా: కేయూ ఎస్‌డీఎల్‌సీఈలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వీసీ రమేశ్

### విద్యతోనే తొలగనున్న వివక్ష

**కేయూ వీసీ రమేశ్**

హనుమకొండ చౌరస్తా : విద్యతోనే అసమానతలు, వివక్ష తొలగిపోతాయని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేయూ బీసీ సెల్ కార్యాలయంలో సంచాలకుడు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించినసావిత్రిబాయి జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సావిత్రిబాయి మహిళా లోకానికి స్ఫూర్తి అన్నారు. హనుమకొండ జిల్లా ఐద్వా 2024 ప్యాకెట్ క్యాలెండర్‌ను వీసీ ఆవిష్కరించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఆర్ జయశ్రీ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు కే రాధిక, టీ సుచరిత, ఆయేషా యాస్మిన్ పాల్గొన్నారు. మహిళా పీజీ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య, అధ్యాపకులు పాల్గొన్నారు. కాగా, కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కేయూలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. గాదె సమ్మయ్య పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ గెస్ట్ ఫ్యాకల్టీ దేవరశెట్టి రజితను సన్మానించారు. ఆచార్యులు సారంగపాణి, సునీత, ప్రియాంక పాల్గొన్నారు. కాగా, నిట్‌లోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో సావిత్రిబాయి జయంతిని నిర్వహించారు. ప్రొఫెసర్లు హరికృష్ణ, సతీశ్ బెన్, ప్రణీత, ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి దిలీప్‌కుమార్, గుండ కుమార్, సాంబయ్య, టీ భాస్కర్. వీ నరేందర్, గుండపు రవీందర్, ఏ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు నివాళులర్పించారు.

### మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**జిల్లా సంక్షేమాధికారి కే మధురిమ**

హనుమకొండ : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా సంక్షేమాధికారి కే మధురిమ పిలుపునిచ్చారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా 59వ డివిజన్ సుబేదారిలోని ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్పొరేటర్ గుజ్జుల వసంత, శాంతి న్యాయ ఉద్యమాధికారి నదీమ్ బేగ్, టైలరింగ్, మగ్గం టీచర్లు భాగ్య, పద్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.


కేటీఆర్‌కు మొక్క అందిస్తున్న పెద్ది దంపతులు

## కేటీఆర్, హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, జనవరి 3 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, వరంగల్ జడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ పూల మొక్కను అందించారు.

### హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేత

వర్ధన్నపేట : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ బుధవారం కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంజీఎంలో విద్యుత్ మరమ్మతులు

వరంగల్ చౌరస్తా, జనవరి 3: ఎంజీఎం దవాఖానలో విద్యుత్ మరమ్మతులను శాశ్వత ప్రతిపాదనలతో బుధవారం నిర్వహించారు. ఆర్ఎంఓ డాక్టర్ అప్పాల ప్రసాద్ పర్యవేక్షణలో ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 6 వరకు ఎంఎస్ఈ వార్డు, ఎంఎస్‌డబ్ల్యూ, ఐసీ ఎస్‌యూ, ఎన్ఎంఎస్‌డబ్ల్యూ, బర్న్స్ వార్డు, ఎఫ్ఎం1, ఎఫ్ఎం 3, సీఎస్ఎస్‌డీ వార్డులతో పాటుగా ఆరోగ్యశ్రీ వార్డు, డైట్ కిచెన్‌లలో శాశ్వత ప్రాతిపాదికన విద్యుత్ మరమ్మతులు చేపట్టారు. ఈ సమ యంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా విభాగాధిపతులు, నర్సింగ్ సి బ్బంది ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చెన్నారావుపేట, జనవరి3: జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు చెన్నారావుపేట మండలంలోని విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 12,13,14న విజయవాడలో జరిగే సౌత్ ఇండియా జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ విద్యార్థి కార్తీక్, కస్తూర్బా గాంధీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బిందు, పల్లవి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎంలు జ్యోతి, ప్రసన్నలక్ష్మి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీఈటీలను హెచ్ఎంలు అభినందించారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా కరుణాకర్‌రెడ్డి

చెన్నారావుపేట, జనవరి3: మండల కేంద్రంలో బుధవారం జరిగిన రెడ్డి సంఘం సమావేశంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మూడేళ్లుగా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మంకు కరుణాకర్‌రెడ్డిని మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కేతిరి కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా అంద్ర రాంరెడ్డి, ఎనుగందుల మల్లారెడ్డి, పింగిలి లక్ష్మారెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నికయ్యారు.

## ఆరుతడి పంటలతో అధిక దిగుబడులు

**జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్**

నెక్కొండ, జనవరి 3:ఆరుతడి పంటలను సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించి పంటలసాగు లాభదాయకమవుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ అన్నారు. నెక్కొండ మండలం లోని రెడ్లవాడ, తోపనపల్లి, వెంకటాపరం, బొల్లికొండ, గొట్లకొండ గ్రామాల్లో రైతులు సాగుచేస్తు న్న వరి, మక్కజొన్న పంటలను పరిశీలించారు. నారుమడి పెంపకం, మక్కజొన్నలో కత్తెరపురుగు నివారణ, సమగ్ర సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ సారంగం, వ్యవసాయాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'గృహలక్ష్మీ' బిల్లులు చెల్లించాలి

పరకాల, జనవరి 3: గృహలక్ష్మీ పథకం కింద నిర్మాణ పనులు చేపట్టిన ఇండ్ల బిల్లులు లబ్ధిదారులకు చెల్లించాలని కౌన్సిలర్ సుజాతా తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజాపాలన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేయడంతో అప్పులు చేసి ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టారని తెలిపారు. వారికి వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి పాల్గొన్నారు.

## శాయంపేటలో రక్తదాన శిబిరం

శాయంపేట, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏబీఎస్ఎఫ్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది యువకులు పాల్గొని రక్తదానం చేయగా సర్టిఫికెట్లను అందజేశారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్ కళ్యాణ్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్‌లు సాయికృష్ణ, వినయ్, బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాలికె ప్రతాప్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొంగరి విజయప్రకాశ్, కార్యదర్శి నాలికే శివ, నాయకులు సన్నీ, వికాస్, బిట్టు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

హనుమకొండ, జనవరి 3: రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డీఈవో అబ్దుల్ హై, బీసీ, సోషల్, ట్రైబల్, మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలల అధికారులతో టెన్త్ పరీక్షల నిర్వహణపై సన్నద్ధత, బోధన, శిక్షణపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. క్వాలిటీ కోఆర్డినేటర్ ఏ శ్రీనివాస్, విషయ నిపుణులు సంపతి, మహేశ్, సతీశ్ ప్రకాశ్, శ్రీను ఆనంద్ పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులపై వీడియో కాన్ఫరెన్స్

రాష్ట్రంలో నేషనల్ హైవేస్, రైల్వే, టెలి కమ్యూనికేషన్స్, పెట్రోలియం నేచురల్ గ్యాస్, తదితర ప్రాజెక్టులపై పీఎం మానిటరింగ్ గ్రూప్ కోఆర్డినేషన్ సెక్రటరీ పీకే త్రిపాఠి న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ సిక్తా పట్నాయక్, హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారులు ఎల్ రమేశ్, శ్రీనివాస్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వరంగల్ పీఐయూ ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవి, డిప్యూటీ మేనేజర్ రాహుల్ పాల్గొన్నారు. మంచిర్యాల వరంగల్ జాతీయ రహదారి పనుల గురించి, భూసేకరణ వివరాలు, రైతులకు అందించాల్సిన పరిహారం వివరాలను పీఎంజీ సెక్రటరీ త్రిపాఠికి వివరించినట్లు డిప్యూటీ మేనేజర్ రాహుల్ తెలిపారు.

### 'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోవాలి

హనుమకొండ/భీమదేవరపల్లి/గీసుగొండ/శాయంపేట/ఎల్కతుర్తి/నడికూడ : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం హనుమకొండ నక్కలగుట్ట వాటర్ ట్యాంక్ ఆవరణలో ప్రజాపాలన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. ప్రజాపాలన దరఖాస్తులను 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు ఫారాలకు ఎలాంటి కొరత లేదన్నారు.

## ఐదో రోజూ కొనసాగిన 'ప్రజా పాలన'

హనుమకొండ/వరంగల్, జనవరి 3: ప్రజాపాలన కార్యక్రమం ఐదోరోజైన బుధవారం కొనసాగింది. హనుమకొండ జిల్లాలో బుధవారం వరకు 1,71,884 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. 158 గ్రామ పంచాయతీలు, 42 మున్సిపల్ వార్డుల్లో సభలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 66 డివిజన్లలో ఇప్పటివరకు 1,83,764 దరఖాస్తులు వచ్చాయి. సంక్షేమ పథకాల కోసం 1,46,983, రేషన్‌కార్డుల కోసం 17,118, ఇతర సమస్యలపై 19,663 దరఖాస్తులు వచ్చాయి. నగరంలోని పలు ప్రజాపాలన కేంద్రాలను కమిషనర్ షేక్‌రిజ్వాన్‌బాషా సందర్శించి దరఖాస్తుల తీరును పరిశీలించారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

వరంగల్, జనవరి 3 : అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కడిపికొండలో కుడా నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుడా ఈఈ భీమ్‌రావు పాల్గొన్నారు.



కడారిగూడెం గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

## పథకాల అమలు కోసమే గ్రామసభ

**వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య**

వర్ధన్నపేట, జనవరి 3 : పేదల సంక్షేమం కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాల అమలు కోసమే ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తున్నదని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండలంలోని వర్ధన్నపేట, కడారిగూడెం గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభకు ఆమె హాజరై పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మంద సతీశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికారులు నేరుగా గ్రామానికి వచ్చి అర్హుల నుంచి పూర్తిస్థాయిలో దరఖాస్తులు తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ప్రత్యేక అధికారి సురేశ్‌కుమార్, తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎంపీడీవో రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

## అద్దె బస్సుల సమస్యలు పరిష్కరించాలి

నర్సంపేట, జనవరి 3 : అద్దె బస్సుల సమస్యలు పరిష్కరించకపోతే ఈనెల5వ తేదీ నుంచి బస్సు లను ఆపేస్తామని వరంగల్ జిల్లా అద్దె బస్సుల సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నర్సంపేటలో ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో టైర్లు అరిగిపోవడం, కట్టాలు విరిగిపోవడం, మెయింటనెన్స్ బాగా పెరిగిపోయిందని అన్నారు. దీనివల్ల అద్దె బస్సుల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇన్సూరెన్స్ 50 మందికే ఉంటుందని, 100 మంది ఉన్నప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి ఓనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

## 'కుర్సా' అధ్యక్షుడిగా రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జనవరి 3: కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (కుర్సా) నూతన కమిటీని వ్యవస్థాపక అధ్యక్షుడు, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే నరసింహరావు ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా భౌతికశాస్త్రం రీసెర్చ్ స్కాలర్ పోరెడ్డి రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్‌నాయక్, ఉపాధ్యక్షులుగా రెబెనా, శ్రీకాంత్, రూప్‌సింగ్, జాయింట్ సెక్రటరీగా హారిక, రాజ్‌కుమార్, రాజేందర్, అధికార ప్రతినిధిగా జానకిరాములు, పాలక మండలి సభ్యులుగా చంద్రమోహన్, సతీశ్‌కుమార్, శరత్‌కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కమిటీ రెండేండ్లపాటు కేయూలోని పరిశోధక విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తుందని నరసింహరావు తెలిపారు.

## విదేశాల్లో ఉద్యోగావకాశాలు

పోచమ్మమైదాన్, జనవరి 3: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్ కామ్), తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ ద్వారా అర్హత, నైపుణ్యం, సెమీ స్కిల్డ్ కార్మికులు విదేశాల్లో ఉద్యోగాలు చేయడానికి అవ కాశం ఉందని వరంగల్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారిణి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జపాన్‌లో ఉద్యోగాల కోసం అభ్యర్థులు హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ ఉండి, హోటల్ పరిశ్రమంలో ఎఫ్అండ్‌బీగా అనుభవం కలిగి, 22 నుంచి 27 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. అలాగే జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, అక్కడ పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలను ఎంపిక చేసిన అభ్యర్థులకు అందిస్తామని వివరించారు. ఈ నెల 7లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు టామ్‌కామ్ హెఆర్ మేనేజర్ సెల్‌నెంబర్ 9100798204, 7893566493 సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్‌లో ఆరుగురు కార్పొరేటర్ల చేరిక

వరంగల్, జనవరి 3: గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఆరుగురు కార్పొరేటర్లు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వేముల శ్రీనివాస్ (7వ డివిజన్), చీకటి శారద(9), మామిళ్ల రాజు(31), సర్తాజ్ బేగం(48), ఏనుగుల మానస(49), నెక్కొండ కవిత(50), మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, వేల్పుల మోహన్‌రావు, నెక్కొండ కిషన్, అబుబక్కర్, బీఆర్ఎస్ నాయకుడు నలబోలు సతీశ్ ఉన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్టు

**వివరాలు వెల్లడించిన ఈస్ట్ జోన్ డీసీపీ**

ఐనవోలు, జనవరి 3: మంత్రాల నెపంతో వృద్ధురాలిని హత్య చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఈస్ట్ జోన్ డీసీపీ పులిగిళ్ల రవీందర్ బుధవారం వివరాలు వెల్లడించారు. మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో గత నెల 17న గోనె మధు పురుగు మందు తాగి మృతి చెందాడు. కాగా, వృద్ధురాలు గోనె సోమలక్ష్మి70) మంత్రాలు చేయడం వల్లే మధు మృతి చెందాడని మృతుడి తండ్రి, తమ్ముడు పగ పెంచుకున్నారు. గత నెల 26న రాత్రి ఇంటి ముందు నిద్రిస్తున్న సోమలక్ష్మిని గోనె రాజు అలియాస్ పెద్దరాజు, అతని కొడుకు గోనె అనిల్, సడ్డకుడు పెండ్లి యుగేందర్, అల్లుడు అనుమల రంజిత్, చిన్నకొడుకు స్నేహితుడు ముస్కు రాజశేఖర్ కర్రతో బలంగా తలపైన కొట్టి చంపారు. ఈ కేసును ఛేదించిన మామునూరు ఏసీపీ సతీశ్‌బాబు, పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఎస్సై నవీన్‌కుమార్ డీసీపీ అభినందించారు.

## రేపు వరంగల్‌లో ఉచిత వైద్య శిబిరం

పోచమ్మమైదాన్, జనవరి 3: వరంగల్ ఇస్లామియా కాంప్లెక్స్ సమీపంలోని ఆరూషి హాస్పిటల్‌లో ఈ నెల 5న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 6 గంటల నుంచి సా యంత్రం 6 వరకు జరిగే శిబిరంలో ఉచితంగా షుగర్, బీపీ, లిపిడ్ ప్రొఫైల్, బీఎంఏ, ఈసీజీ, సీబీపీ, డైట్‌పై కౌన్సెలింగ్ ఇస్తామని డాక్టర్ ఎం.జనార్ధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

▪ మానవతామూర్తి సావిత్రీబాయి పూలే
▪ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట/నర్సంపేట రూరల్/నల్లబెల్లి/ఖానాపురం, జనవరి 3: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షే మ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణంలో 13,14,15,16 వార్డులు, మండలంలోని ఇటుకాలపల్లి, ఆకుల తండా, గురిజాల, మహేశ్వరం, నల్లబెలి మండలం రుద్రగూడెం, ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. అదేవిధంగా సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. అర్హులైన వారు ప్రజాపాలనలో దరఖా స్తులు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయినిగా మహిళల్లో చైతన్యం తేవడానికి మానవతా మూర్తి సావిత్రీ బాయి పూలే కృషి చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటస్వామి, కౌన్సిలర్లు వేముల సాంబయ్యగౌడ్, రాజేందర్, విజయకుమార్, అంజలి , జిల్లా ముఖ్యప్రణాళికాధికారి జీవరత్నం, ఎంపీపీ మోతె కళావతి, జడ్పీటీసీ కోమాండ్ల జయ, తహ సీలార్లు విశ్వప్రసాద్, రాజేశ్, కిరణ్‌కుమార్, ఎంపీడీవోలు అంబాల శ్రీనివాసరావు, విజయ్‌కు మార్, సుమనావాణి, ఎంపీవోలు అంబటి సునీల్‌కుమార్‌రాజ్, కూచన ప్రకాశ్, ఐకేపీ ఏపీఎం కుందేళ్ల మహేందర్, కాంగ్రెస్ నాయకుడు టీ రవీందర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


మహేశ్వరంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి